## అభివృద్ధి చేసే ఆలోచనలేని కాంగ్రెస్

- ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారు?
- జడ్చర్ల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్లటౌన్, నవంబర్ 18 : కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభివృద్ధి చేసే ఆలోచన ఉండదని, కేవలం అధికారమే కాంగ్రెస్ పాలసీ అని జడ్చర్ల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి ఆరోపించారు. జడ్చర్లలోని ఎమ్మెల్యే స్వగృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. 11 సార్లు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశమిస్తే కనీసం తాగేందుకు నీళ్లు ఇవ్వలేదని విమర్శించారు. మళ్లీ ఒక్కసారి ఛాన్స్ ఇవ్వాలని ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం లంటి దరిద్ర్య రాజకీయాలుండొద్దని డబ్బులతో మనుషులను కొనవచ్చేమో కానీ విలువలను కొనలేరన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు ఆశ చూపి ఓట్లు వేయించుకోవాలని ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ప్రజలకు ఏం పనిచేస్తారో చెప్పి ఓట్లు అడగాలని సూచించారు. వాస్తవంగా ప్రజల కోసం ఎవరూ పనిచేస్తారో గుర్తించారని, అందుకే ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి జై కొడుతున్నారన్నారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం ఉంటనే అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతుందని, 24 గంటల కరెంటు అందించడం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని రైతులు గుర్తించారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే పట్టణాలు, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి పనులతో జిల్లా సస్యశ్యామలమయ్యిందన్నారు. ఒకప్పుడు పాలమూర్ జిల్లా నుంచి వలసలు వెళ్లేవారని, ఇప్పుడు పాలమూర్ జిల్లాకే ఇతర రాష్ట్రాల నుంచి వలస వస్తున్నారన్నారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలు భావిస్తున్నారన్నారు. కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంటు, నీటి కష్టాలు ఉంటాయని, కర్ణాటకలో నెలకొన్న పరిస్థితిని గురించి గ్రామాల్లో చర్చ జరుగుతున్నదన్నారు. వాస్తవాలను గుర్తించిన ప్రజలు బీఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపించేందుకు సిద్ధమయ్యారన్నారు. కార్యక్రమంలో సంగీత, నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పిట్టల మురళి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు సమస్యలుండొద్దు

- అసెంబ్లీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకుడు సంజయ్‌కుమార్ మిశ్రా



అభ్యర్థులతో మాట్లాడుతున్న సంజయ్‌కుమార్ మిశ్రా

మహబూబ్‌నగర్/జడ్చర్ల, నవంబర్ 18 : ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎక్కడ ఎలాంటి సమస్యలుండవని అసెంబ్లీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకుడు సంజయ్‌కుమార్ మిశ్రా అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయం, జడ్చర్లలోని అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో రెండో ర్యాండమైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నేతలతో పలు అంశాలను ప్రస్తావించారు. ఆయా పార్టీల అభ్యర్థులు పలు విషయాలను ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఒక సందర్భంలో ఈవీఎం మోరాయిస్తే కేవలం 20 నిమిషాలలో నూతన ఈవీఎం వచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలని కోరారు. స్పందించిన సాధారణ ఎన్నికల పరిశీలకుడు సంజయ్‌కుమార్ మిశ్రా మాట్లాడుతూ గతంలో మాదిరిగా కాకుండా నూతన ఈవీఎంలను అందుబాటులోకి తీసుకోవడం జరిగిందన్నారు. రహదారులు అన్ని ప్రాంతాల్లో బాగున్నాయని, ఎలాంటి సమస్యలు ఉండబోవని, ఒక సందర్భంగా ఎక్కడ ఎలాంటి సమస్యలు వచ్చిన సత్వరమే పరిష్కారించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో బరిలో ఉండే అభ్యర్థుల సమసక్షంలో రెండో విడుత ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో 15 మంది అభ్యర్థుల లోపే పోటీలో ఉన్నందున ఒకే బ్యాలెట్ యూనిట్ సరిపోతుందని తెలిపారు. మూడో ర్యాండమైజేషన్‌లో ఏ ఈవీఎం ఏ బూత్‌కు వెళ్లుతుందో తెలుస్తుందని తెలిపారు. ఈనెల 21, 22వ తేదీల్లోగా ఈవీఎంల కమిషనింగ్ పూర్తి చేశామని పేర్కొన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా ముగించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కలెక్టర్ రవినాయక్, జడ్చర్ల రిటర్నింగ్ అధికారి మోహన్‌రావు, ఏఆర్వో శ్రీనివాసులు, అభ్యర్థుల ఏజెంట్లు, ర్యాండమైజేషన్ పాల్గొన్నారు.

### పనులు త్వరగా చేయండి

మహబూబ్‌నగర్, నవంబర్ 18 : అసెంబ్లీ ఎన్నికల కౌటింగ్ కేంద్రాల్లో నిర్దేశించిన సమయం కంటే ముందుగానే పనులను త్వరగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని అసెంబ్లీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకుడు సంజయ్‌కుమార్ మిశ్రా అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ధర్మాపూర్ జేపీఎన్‌సీఈ కళాశాలలో కౌటింగ్ కేంద్రాల ఏర్పాట్లను ప్రత్యేకంగా పరిశీలించి పలు సూచనలు, సలహాలు అందించారు. సమయం ఉండగానే పనులు పూర్తి అయితే మరింత చేయాల్సి ఉన్న పనులను త్వరగా చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని పోలీస్ లైన్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ప్రత్యేకంగా పరిశీలించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఉన్నారు.

## ఎన్నికలు, ఈవీఎంలపై అవగాహన

పాలమూరు, నవంబర్ 18 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పోలీస్ లైన్ ఉన్నత పాఠశాలలో శనివారం కలెక్టర్ రవినాయక్, డీఈవో రవీందర్ సూచనల మేరకు ఎన్నికల విధానం, ఈవీఎంలపై పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఈవీఎంలపై అవగాహన కల్పిస్తూ వారి ఇంట్లో వారి తల్లిదండ్రులకు ఎలా ఓటువేయాలో తెలిపారు. అనంతరం ఓటరు అవగాహన కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సోషల్‌ఫోరం జిల్లా అధ్యక్షుడు చెన్నప్ప, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్‌రెడ్డి, రఘునందన్‌రెడ్డి, సాజిద్, రవికుమార్, కస్తూరీపుష్ప పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ సయ్యద్ యూసుఫ్ హుస్సైని, తండ్రి: లేట్ సయ్యద్ నూర్ ఉల్లా హుస్సైని, నివాసం: ఇం.నెం. 18-1-423/1/3/53/1/A, ఫూల్‌బాగ్, చాంద్రాయణగుట్ట, హైదరాబాద్, తెలంగాణవారు టి.ఎస్., నారాయణపేట్ జిల్లా, మరికల్ మండలం, పసుపుల వద్దగల సర్వే నెం. 165/5అ, 165/5ఆ, 165/5ఇ, 165/5ఈ, 166ఈ/1, 166ఈ/2, 166ఈ/3, 166ఈ/4, మొత్తం విస్తీర్ణం ఎ. 1-23 గుంటల భూమిని దాని యజమాని మహబూబ్ పాషా, తండ్రి: మహమ్మద్ షేరిపు, నివాసం: మరికల్, నారాయణపేట్ మండలంవారి నుండి కొనుగోలు చేయుటకు అంగీకరించారు. దీనికి సంబంధించి ఎవరికైనా ఏదైనా అభ్యంతరం లేదా క్లెయిమ్ ఉన్నట్లయితే దిగువ సంతకందారుతోపాటు సయ్యద్ యూసుఫ్ హుస్సైని, సెల్: 8897929936, 9966930824 వారిని సంబంధిత డాక్యుమెంట్లతో ఈ నోటీసు తేదీ నుండి ఒక వారంలోగా సంప్రదించవలెను. లేనిచో, పై సదరు నిర్ణీతకాలం ముగిసిన తరువాత నా క్లయింట్ రిజిస్టర్డ్ సేల్‌డీడ్ పొందుతారు. ఆ తరువాత ఎట్టి అభ్యంతరం పరిశీలించబడదు.

సం/- **Ch. వెంకటేశ్వరరావు,** అడ్వకేట్
ప్లాట్ నెం. 121, సమతా కాలనీ,
RK పురం, హైదరాబాద్, T.S.,
**సెల్: 9966478671.**
ప్రదేశం: హైదరాబాద్

## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED**

★ **రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల** సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.

**NT-314452**

**HOUSE FOR SALE**

★ **New House for Sale: 2BHK,** Shadnagar, Bypass Road, 140 Sq.yards, Ready to move @ 46,00,000/-. Ph: 7780577647.

**NT-314413**

**PLOT FOR SALE**

★ **EMI Plots in Jadcherla, MUDA Approved** Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.

**NT-314453**

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**LAND FOR SALE**

★ **Clear Title Dry Agricultural Land** Two Acres for Sale: Pothepally Village, Veldanda Mandal, Kalwakurthy Division, Nagarkurnool District. Single Payment Transaction. No Brokers, Serious Buyers with available funds may send their offer on Whatsapp. Documents will be shown to short-listed Buyer. Contact: 8712202596.

**NT-95601**

**KIDNY STONES**

★ **మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో** పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.

**NT-320707**

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
*Please Contact...*
9182777641
9182777654
9182777794

## 'హస్తం' నేతలకు ఎదురుదెబ్బ

- ఏం చేసి ఓట్లడిగేందుకు వచ్చారంటూ మండిపాటు
- అబ్దుల్‌కలాం కాలనీలో కాంగ్రెస్ నాయకుల నిలదీత



కాంగ్రెస్ నాయకులను నిలదీస్తున్న కాలనీవాసులు

జడ్చర్లటౌన్, నవంబర్ 18 : ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓట్లడిగేందుకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులకు ఎదురుదెబ్బ తగిలింది. ఏం చేసి ఓట్లడిగేందుకు వచ్చారంటూ కాలనీవాసులు కాంగ్రెస్ నేతలను నిలదీశారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మున్సిపాలిటీలోని అబ్దుల్‌కలాం కాలనీకి శనివారం కాంగ్రెస్ నాయకులు ప్రచారానికి వెళ్లారు. కాలనీలో ఏం పనిచేశారని ఓట్లడిగేందుకు వచ్చారు.? ఇక్కడ కాంగ్రెస్‌కు ఎవరూ ఓట్లు వేయరు.. వెళ్లిపోవాలని నిరసన వ్యక్తం చేశారు. మా కాలనీ కోసం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఎంతో అభివృద్ధి పనులు చేశారు.. మా మద్దతు ఆయనకే ఉంటుందని ప్రకటించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కర్ణాటకలో పరిస్థితి ఏమైందో మాకు తెలుసు అని చెప్పుకొచ్చారు. కాలనీవాసులు జై లక్ష్మారెడ్డి అంటూ నినాదాలు చేస్తుండగా.. అక్కడే ఉన్న కాంగ్రెస్ నాయకులు కాలనీవాసులపై ఎదురుదాడికి దిగారు.

## ఉత్సాహంగా జిల్లా చెస్ జట్ల ఎంపికలు

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 18 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో చెస్ అండర్-14, 17 జట్ల ఎంపికలు నిర్వహించారు. ఎంపికలను ఎస్‌జీఎఫ్ సెక్రటరీ రమేశ్‌బాబు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. రాష్ట్రస్థాయి టోర్నీలో ప్రతిభ కనబర్చి పతకాలు సాధించాలన్నారు. కా ర్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు జగన్‌మోహన్‌గౌడ్, వేణుగోపాల్, వడెన్న, పరశురాం, సోమ్లా, నిరంజన్‌రావు, మేరిపుష్ప, రాములమ్మ, విష్ణు, వినయ్ ఉన్నారు.

### పీయూలో..

పాలమూరు, నవంబర్ 18 : స్థానిక పాలమూరు విశ్వవిద్యాలయంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శనివారం ఆల్ ఇండియా సౌత్ జోన్ యూనివర్సిటీ చెస్ టోర్నమెంట్‌కు స్త్రీ, పురుషుల ఎంపికలను నిర్వహించినట్లు పీయూ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ క్రీడాల్లో ఎంపికైన క్రీడాకారులు తమిళనాడులోని అన్నా యూనివర్సిటీలో జరుగు సౌత్ జోన్ టోర్నమెంట్‌లో పాల్గొనన్నట్లు తెలిపారు. ఎంపికలలో బాలికల జట్టుకు ప్రియంక, అనిత, శైలజ, హిమబింధు, ప్రశాంతి ఎంపికకాగా, బాలురజట్టుకు సూర్యప్రకాశ్, వీనిత్‌కుమార్, ఉమమహేశ్, నాగరాజు, వెంకటేశ్ ఎంపికైయ్యారు.

కార్యక్రమంలో చెస్ కోచ్‌లు హేమంత్ కుమార్, పీడీలు శ్రీనివాస్, కవిత, శ్వేత, ప్రసన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Vinjamur గ్రామానికి చెందిన Surya S/o B.Raju, aged 22 years, Occ: Agriculture R/o H.No.6-10, Vinjamur Village, Koilkonda Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower/ property holder** Raju S/o B. Kesya Naik, aged 41 years, Occ: Agriculture, R/o H.No.6-10, Vinjamur Village, Koilkonda Mandal, Mahabubnagar Dist., **Co-Borrower/ Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం సిటి యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్థి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం సిటి యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

**SCHEDULE OF THE PROPERTY:**

Other than agriculture land i.e., open plot in Sy.No.1042/1/3/1/1/1, total extent 605 Sq. yards (0.07 gts) situated within the limits of Vinjamur Village, Koilkonda Mandal, Mahabubnagar Dist.

**Bounded by: East:** 12 ft. road, **West:** Land of Vunnamma, **North:** Land of Balakistaiah, **South:** Patharlagadda thanda.

**K. CHANDRA MOULI,** B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Mahabubnagar కి చెందిన C. Brahma Chary S/o C. Shekara Chary, aged 43 years, Occ: Business, R/o H.No.1-8-61, TD Gutta, Mahabubnagar, **Applicant / Borrower** Smt. C. Radhika W/o C. Brahma Chary, aged 35 years, Occ: House wife R/o H.No. 1-8-61, T.D. Gutta, Mahabubnagar - **Co-Borrower/ Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం సిటి యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్థి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం సిటి యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

**SCHEDULE OF THE PROPERTY:**

Residential house plot No.93-C in Sy.No.55/1/Vu total extent 150 sq.yards, situated within the limits of Bureddipally Village, Jadcherla Mandal, Mahabubnagar Dsit.

**Bounded by: East:** 25 Ft. Road, **West:** Plot No.81-C, **North:** Plot No.94-C, **South:** Plot No.92-C.

**K. CHANDRA MOULI,** B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760